ప్రజాజ్యోతి

# వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

శుక్రవారం 17-10-2025 పేజీలు : 9

వరంగల్ : సన్న రకం వరి సాగు వైపు రైతులను మళ్లించడానికి ప్రభుత్వం రైతులకు ప్రోత్సాహంగా ప్రకటించిన క్వింటాళుకు రూ. 500 బోనస్ కోసం రైతులు నిరీక్షిస్తున్నారు. జిల్లాలో గత యాసంగి సీజన్‌లో విక్రయించిన సన్నరకం ధాన్యం బోనస్ కోసం ఆరు నెలలుగా రైతులు ఎదురుచూస్తున్నారు. జిల్లాలో ప్రస్తుతం వానకాలం సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నా సన్నరకం బకాయిల మాట మాత్రం చెప్పడం లేదు. బుధవారం పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ?ధాన్యం కొనుగోలు చేశాక 48 గంటల్లో రైతులకు మద్దతు ధరతో పాటు సన్నాల బోనస్ జమ చేస్తామని ప్రకటించారు. గత ఏడాది యాసంగిలో సన్నాల బోనస్ మాత్రం విడుదల చేస్తామని చెప్పకపోవడం రైతులు అయోమయంలో పడ్డారు. జిల్లాలో కొందరు రైతులు సన్నరకం ధాన్యం ప్రైవేట్ వ్యాపారుల వైపు మొగ్గు చూపుతున్నారు. జిల్లాలో యాసంగి సీజన్లో 244 కొనుగోలు కేంద్రాల ద్వారా 44,767 మంది రైతుల నుంచి రూ. 624.89 కోట్ల విలువైన 2.69 లక్షల మెట్రిక్ ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇందులో దొడ్డు రకం ధాన్యం 2.60 లక్షల మెట్రిక్ టన్నులు, సన్నరకం 8,786 మెట్రిక్ ధాన్యాన్ని కొనుగోలు చేశారు.



# బకాయిల మాటేమిటో..?



స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 16 ( ప్రజాజ్యోతి) :-

స్టేషన్ ఘనపూర్ మండలం నమిలిగొండ మరియు స్టేషన్ పట్టణ పరిధిలోని శివునిపల్లి లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా త్రాగు నీరు, విద్యుత్ లైట్లతో పాటు ఇతర ఏర్పాట్లు చేయాలని నిర్వహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తడవకుండా సరిపడా టార్పాలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.

## రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం:ఎమ్మెల్యే కడియం

- రైతులు దళారుల వద్ద నష్టపోవద్దనే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- ధాన్యం కొనుగోలుకు 23వేల కోట్లు ఖర్చు చేయనున్న ప్రభుత్వం - సీజన్ కు 4నుండి 5వేల కోట్ల నష్టాన్ని భరిస్తూ రైతుకు అండగా కాంగ్రెస్
- ఈ సీజన్ నుండి మద్దతు ధరతో పాటే బోనస్ కూడా రైతుల ఖాతాలలో జమ
- రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండాలి

మిగతా 7లో...

## పేదల కలల్ని సాకారం చేసేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది

- పేదల జీవితాల్లో వెలుగులు నింపేలా ఇంటి కలను సాకారం చేస్తాం
- అర్హులైన ప్రతి పేదవారికి విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం
- వెంకటాపూర్ లో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశానికి హాజరై ప్రారంభించిన మంత్రి సీతక్క

5 లో..



## వాహనదారులకు అవగాహన కల్పించిన ఎస్సై చల్ల రాజు



**వెంకటాపూర్ అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని జవహర్ నగర్ టోల్ ప్లాజా వద్ద వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు ఆధ్వర్యంలో గురువారం ట్రాలీ వాహనాలలో ప్రయాణికులు ప్రయాణించవద్దని వాహనదారులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై చల్ల రాజు మాట్లాడుతూ.. వాహనదారులు ట్రాలీలలో ప్రయాణం చేస్తే ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని అన్నారు. ట్రాలీ వాహనాలలో ప్రయాణికులు అసలు ప్రయాణం చేయొద్దని సూచించారు. అదేవిధంగా తమవాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని,ఆ విధంగా ప్రయాణిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనాల యజమానులు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఓటర్లకు గుర్తింపు కార్డులను తపాల శాఖ ద్వారా అందించాలి

### రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి

**వరంగల్ జిల్లా కలెక్టరేట్అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి):** నూతన ఓటర్లకు గుర్తింపు కార్డులను తపాలా శాఖ ద్వారా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ లోని రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి కార్యాలయం నుండి ఇతర




అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులు-కలెక్టర్లు, సహాయ ఎన్నికల అధికారులు, తహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి మాట్లాడుతూ నూతనంగా ఓటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరికి తపాలా శాఖ ద్వారా ఓటర్ గుర్తింపు కార్డులను పంపిణీ చేయాలని తెలిపారు. ఓటరు జాబితాలో 100 సంవత్సరాల వయసు కలిగిన ఓటర్లను గుర్తించి వారి వయసును తగిన ఆధారాలతో సమర్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని, ఫారం 6, 7, 8 దరఖాస్తులను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ విసి లో డిఆర్ఓ మరియు ఆర్డీవో వరంగల్ ఇన్చార్జ్ విజయలక్ష్మి, నర్సంపేట ఆర్డిఓ ఉమారాణి సంబంధిత తహసీల్దార్లు పాల్గొన్నారు.

## బతుకమ్మ కుంట పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలి

**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి) :** జనగామ పట్టణంలోని బతుకమ్మ కుంటలో జరుగుతున్న అభివృద్ధి పనులను గురువారం అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ పరిశీలించారు. డి ఆర్ డిఓ, మున్సిపల్ కమిషనర్, డిఈ మున్సిపల్, ఏడి ఆర్ డిఓ సెర్ఫ్ , పిడి మెప్మా తదితర శాఖల అధికారులకు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పలు సూచనలను జారీ చేశారు. తుదిదశకు వచ్చిన పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అన్నారు.



# ప్రజల శాంతి భద్రతల కై 24 గంటలు అందుబాటులో ఉంటా

**-గీసుగొండ సీఐ విశ్వేశ్వర్-భూ తగాదాలు పోలీస్ స్టేషన్ లో పరిష్కరించబడవు**

**-ప్రజలు భయపడకుండా పోలీస్ స్టేషన్ కు వచ్చి తమ ఫిర్యాదులను సమర్పించాలి**

**-అత్యవసర పరిస్థితులలో డయల్ 100 ద్వారా తక్షణ సహాయం పొందవచ్చు**



**సంగెం,గీసుగొండ,అక్టోబర్16(ప్రజాజ్యోతి):** భూ తగాదాలు ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన సమస్యలు పోలీస్ స్టేషన్లో పరిష్కరించబడవని గీసుగొండ సీఐ విశ్వేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పోలీస్ స్టేషన్లో భూ తగాదాలు ఆర్థిక లావాదేవీలు సమస్యలు పరిష్కరించబడవని అటువంటిసివిల్ తగాదాలను ప్రజలు సంబంధిత న్యాయస్థానాల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. శాంతి భద్రతల కోసం 24 గంటలు కృషి చేస్తానని ప్రజలకు భంగం కలిగించే చర్యలు నేరాలు ఇతరులను రెచ్చగొట్టే సామాజిక మాధ్యమ పోస్టులుచేసినవారిపైచట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సంఘ విద్రోహ శక్తుల పై ఉక్కుపాదంమోపుతానని హెచ్చరించారు. ప్రజారక్షణ నేర నియంత్రణ పరిశోధనకు సీసీ కెమెరాలు ఎంతో మేలు చేస్తాయని వాటిని నివాసాల వద్ద కాలనీలో ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మత్తు పదార్థాల వాడకంరవాణానిల్వ చేయడం నేరమని గుర్తు చేశారు. అటువంటి సమాచారం లభించిన వెంటనే పోలీస్ వారికి తెలపాలని కోరారు. అత్యవసర పరిస్థితులలో డయల్ 100 ద్వారా తక్షణ సహాయం పొందవచ్చని తెలిపారు. ప్రజలు భయపడకుండా పోలీస్ స్టేషన్ కు వచ్చి తమ ఫిర్యాదులను సమర్పించాలని సిఐ విశ్వేశ్వర్ సూచించారు.

## సీసీఐకె నేరుగా పత్తి విక్రయించండి కొనుగోలు సెంటర్ లను సద్వినియోగం చేసుకోండి

**-రైతులు మద్దతు ధర పొందండి : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి) :** లపత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు మీద అదనపు కలెక్టర్ బెన్న లోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మార్కెటింగ్, వ్యవసాయ, ఫైర్, విద్యుత్, జీన్నింగ్ మిల్ యాజమాన్యం వారితో గురువారం కలెక్టరెట్ లోని మినీ కాన్ఫెరెన్స్ హల్ లో సమీక్షించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం1,26,119.35 ఎకరాల్లో పత్తి సాగు అయ్యిందని, 1,38,731.285 టన్నుల పత్తి ఉత్పత్తి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారన్నారు. మొత్తం జిల్లా లో 15 పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. అతి త్వరగా వీటిని ప్రారంభించేందుకు అధికారులు ప్లాన్ చేయాలన్నారు. ఇందుకు సంబందించి సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాలను మనటరింగ్ చేసేందుకు ఏఎంసీ ల వారీగా లోకల్ కమిటీ లను నియమించి ఎప్పటికప్పుడు రైతులు మద్దతు ధర పొందెల కృషి చేయాలన్నారు. లీగల్ మెట్రాలాజి అధికారులు తేమ కొలిచే యంత్రాలను పరిశీలించాలన్నారు. సీసీఐ అధికారుల పర్యవేక్షణ ఉండాలని, అగ్ని ప్రమాదాలు



జరగకుండా జీన్నింగ్ మిల్లు యాజమాన్యం తగు జాగ్రత్త లు తీసుకోవాలన్నారు. ఏ చిన్న ప్రమాదం జరగకుండా అగ్ని మాపాక శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. అనంతరం పత్తి మద్దతు ధర పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి సబిత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని, జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి ఝాన్సీ, ఎన్ పిడిసిఎల్ డిఈ గణేష్, ట్రాన్స్పోర్ట్, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నుండి కాటన్ పర్చేసింగ్ అధికారులు నర్సి రెడ్డి, తిరుపతి రెడ్డి, జనగాం, స్టేషన్ ఘనపూర్ మార్కెట్ కార్యదర్శులు జీవన్ కుమార్, భాస్కర్, జీన్నింగ్ మిల్ యజమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కపట ప్రేమ బహిర్గతం

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్ హామీ మరోసారి విఫలం**

**మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



**నల్లబెల్లి/అక్టోబర్ 16(ప్రజాజ్యోతి):** బీసీలను మరోసారి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అందిస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, నేడు ఆ హామీని నిలబెట్టుకోలేక బీసీలను మరోసారి మోసం చేస్తోంది. బీసీలకు రాజకీయ, విద్య, ఉద్యోగ అవకాశాలలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలన్న అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. రేవంత్ సర్కార్ బీసీల పట్ల కపట ప్రేమ చూపిస్తూ రాజ్యాంగ విరుద్ధంగా జీవోలు, ఆర్డినెన్సులు తీసుకువస్తూ మాయమాటలతో మోసం చేస్తోంది. ఇటీవల హైకోర్టులో నిలిచిపోయిన జీవో 9 ను, సుప్రీంకోర్టులో నిలబడదని తెలిసి కూడా కాంగ్రెస్ పార్టీ ఆశ్రయించడం బీసీలను తప్పుదారి పట్టించే ప్రయత్నం మాత్రమే. బీహార్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని రాజకీయ లాభాల కోసం చెల్లని జీవోలను తీసుకురావడం కాంగ్రెస్ పార్టీ అసలైన స్వరూపాన్ని బహిర్గతం చేస్తోంది. దేశంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ఉన్న రాహుల్ గాంధీ పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ చట్టం తీసుకురావాలని కేంద్రాన్ని నిలదీయకపోవడం, ఒక్కరోజు కూడా పార్లమెంట్ని స్తంభింప చేయకపోవడం కాంగ్రెస్ పార్టీ అసలు నిబద్ధతను చూపిస్తోంది. తెలంగాణలో మాత్రం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అని నటన చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నది. రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలో ఉన్న రెండు జాతీయ పార్టీలుకాంగ్రెస్ బీజేపీకుట్రల వలనే బీసీలకు రిజర్వేషన్ ప్రయోజనాలు అందడం లేదని ఆయన అన్నారు. బీసీలపై జరుగుతున్న అన్యాయాన్ని ఎండగడుతూ, ఈ నెల 18న బీసీ సంఘాల పిలుపుతో జరగనున్న బంద్కు బిఆర్ఎస్ పార్టీ మద్దతు ఇవ్వనున్నదని ప్రకటించారు. నియోజకవర్గంలోని బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని, 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు కోసం కాంగ్రెస్ పార్టీపై పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ హాస్పిటల్‌లోనే ప్రసవాలు కావాలి

**–వైద్య అధికారుల పనితీరు మెరుగు పడాలి -నిరుపేదలకు మెరుగైన వైద్యం అందాలి**

**-జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**




**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ ఆసుపత్రుల మీద ప్రజలకు ఎంతో నమ్మకం ఉంటుందని దాన్ని కాపాడుకునే విధంగా వైద్య అధికారులు సేవలందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. వైద్య సేవలకు సంబందించిన వివిధ అంశాల మీద గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. మల్లికార్జున రావు తో కలిసి పీహెచ్ సి ల వారీగా, అన్ని పీహెచ్ సి ల మెడికల్ అధికారులు, సూపరవైజర్ లతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని దీన్ని దృష్టిలో పెట్టుకొని వైద్య సేవల విషయం లో మెడికల్ అధికారులు బాధ్యత యుతంగా పని చేయాలన్నారు. కార్పొరేట్ ఆసుపత్రి లకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలలో అత్యాధునిక వైద్య పరికరాలు, యంత్రాలు ఉన్నాయన్నారు. అందుకుతగ్గట్టుగాడాక్టర్ లు తమ విధులను నిర్వర్తించాలన్నారు. ప్రసవాలు కేవలం ప్రభుత్వ ఆసుపత్రి లోనే జరగాలని క్లస్టర్ లెవల్‌సమీక్షాసమావేశాలునిర్వహించి పురోగతి సాధించాలన్నారు. మాతృ ఆరోగ్యం, పోషణ కార్యక్రమం, క్యాన్సర్, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు, స్ట్రోక్ నివారణ, నియంత్రణ జాతీయ కార్యక్రమం బాల ఆరోగ్యం, టీకా కార్యక్రమం, జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం, వెక్టార్ బోర్న్ వ్యాధి నియంత్రణ కార్యక్రమం, సీజనల్ వ్యాధులు తదితర కార్యక్రమాల పురోగతిని కలెక్టర్ ప్రతీ పీహెచ్సి మెడికల్ అధికారి ని అడిగి తెలుసుకున్నారు. ఫీల్డ్ స్థాయి పర్యవేక్షణను మరింతబలపరచాలని,నివేదికలఖచ్చితత్వాన్ని మెరుగుపరచాలని, అన్ని ఆరోగ్య సూచికలను సమయానికి సాధించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాల సంఖ్య పెంపుపై దృష్టి సారించాలని, ప్రసవాలు జరపని వైద్యాధికారులపై శూన్య సహనం విధించాలని, తీవ్ర, మధ్యస్థ పోషకాహార లోపం ఉన్న పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఆదేశించారు. తక్కువ పనితీరు కనబరిచిన ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, గ్రామస్థాయిలో అన్ని ఆరోగ్య కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయాలని వైద్యాధికారులకు సూచించారు. జిల్లాలో వైరల్, డెంగ్యూ జ్వరాలు ప్రబల కాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఫీవర్ సర్వే ను నవంబర్ 15 వరకు కొనసాగించాలన్నారు. జిల్లా లోని ప్రభుత్వ రెసెడెన్షియల్ విద్యా సంస్థలలో చదువుతున్న ప్రతీ విద్యార్థికి ఇచ్చిన హెల్త్ కార్డు లో ఉన్న పరీక్షలను నెలరోజులో పూర్తి చేయాలన్నారు. పేద కుటుంబాలకుచెందిన విద్యార్థుల చదువుతో పాటు వారి ఆరోగ్యన్ని కూడా కాపాడలిసిన అవసరం మెడికల్ అధికారుల మీద ఉందని గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో డా. కె. మల్లిఖార్జున రావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి, ప్రోగ్రాం అధికారులు, పి హెచ్ సి, ఆర్ బి ఎస్ కే, వైద్యాధికారులు, రిపోర్టింగ్ సూపర్వైజర్లు, జిల్లా ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేదలకు సేవ చేయడమే ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ లక్ష్యం

**పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**



**రాయపర్తి అక్టోబర్ 16 ప్రజా జ్యోతి:**నిరుపేదలకు ఆపదలో ఆదుకొని కష్టసుఖాల్లో పాలుపంచుకోవడమే ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ లక్ష్యమని ఫౌండర్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారంవరంగల్ జిల్లా రాయపర్తి మండలం 'మైలారం' గ్రామంలో.నిరుపేద కుటుంబనికి చెందిన గబ్బేట సోము మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా గురువారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ ముఖ్య నాయకులు లేతకుల రంగా రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు గబ్బేట కొమురయ్య, గబ్బేట యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, కోలా సంపత్, గాడిపెల్లి రాములు, చిర్ర బిక్షపతి, చిర్ర దర్గయ్య, గబ్బేట యాకయ్య, గాడిపెల్లి రాజు, జిల్లా సారయ్య, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# పదిలో మంచి ఫలితాలు రాబట్టాలి

**- విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించిన జిల్లా అధికారులు**

**వెంకటాపురం,అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి) :**ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి,ఉల్లాస్ జిల్లా కోఆర్డినేటర్ కృష్ణ బాబు వర్యటించారు.మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులప్రగతిపత్రాలను,మార్స్డ రిజిస్టర్ లను పరిశీలించారు.ప్రతి విద్యార్థికి స్లిప్ టెస్ట్ లో వచ్చిన మార్కుల ఆధారంగా గ్రేడులను గుర్తించాలని అన్నారు.విద్యార్థి ఏ సబ్జెక్టులో ఏ గ్రేడ్ లో ఉన్నారు మొత్తం మీద విద్యార్థి ఏ గ్రేడులో ఉన్నారో సూచించాలని తెలియజేశారు.పదవ తరగతి విద్యార్థులతో ముఖాముఖిగా పాల్గొన్నారు.విద్యార్థులకు భౌతిక శాస్త్రము,రసాయన శాస్త్రంపై విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించి స్వయంగా భౌతిక శాస్త్ర పాఠ్యాంశాన్ని బోధించారు.అదేవిధంగా ఆంగ్లము,గణితం పట్ల విద్యార్థులకు ఉన్నటువంటి సామర్థ్యాలను గుర్తించి తగిన సూచనలు అందించారు.మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన బియ్యం పరిశీలించి వంట వారితో చర్చించి ప్రతిరోజు మెనూ ప్రకారము తప్పనిసరిగా ఇవ్వాలని తెలిపారు.



# వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్ జిల్లా కలెక్టరేట్ అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి):** వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. గురువారం వరంగల్ నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటి హాస్పటల్ ను కలెక్టర్ సందర్శించి సంబంధిత అధికారులతో సమావేశమై పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా భవనం లోని సివిల్, ఎలక్ట్రికల్ పనుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకొన్నారు. ప్రతి అంతస్తు లోని నిర్మాణ స్తితి గతులను తెలుసుకొని, అట్టి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే, వైద్య పరికరముల అమరికను మరియూ మంచినీటి సౌకర్యాలు, రోడ్ల నిర్మాణం, మురుగు నీటి పారుదలతదితరగురించితెలుసుకున్నారు.వివిద శాఖాధిపతులలో వారి శాఖలకు కేటాయించిన స్థలములో మార్పులు మరియి ఇతర అవసరాల గురించి చర్చించారు.ప్రతి దశలో పనుల పురోగతిని తనిఖీ చేస్తూ, అవసరమైన మౌలిక వసతులను సమకూర్చేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో యం. జి. యం. హాస్పటల్ సూపరింటెండెంట్ కిషోర్, కెఎం సి ప్రిన్సిపాల్ సంధ్యారాణి, ఆర్. ఎం. వో లు, వివిధ విభాగాల అధిపతులు, ఆర్. బి డిపార్ట్మెంట్ ఇంజనీర్లు, ఎల్, టి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టేబుల్ టెన్నిస్ లో ప్రతిభ కనబరిచిన గురుకుల విద్యార్థినిలు

**వరంగల్ సిటీ, అక్టోబర్ 16(ప్రజాజ్యోతి):** కాకతీయ యూనివర్సిటీ పరిధిలో అంతర్ కళాశాలల క్రీడా పోటీలు ఈ నెల 11వ తేదీ నుంచి 13 వరకు బొల్లికుంట వాగ్దేవి కళాశాలలో జరిగాయి. ఈ పోటీలలో తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల (వరంగల్ తూర్పు) విద్యార్థులు టేబుల్ టెన్నిస్ విభాగంలో ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం సంపాదించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.వి రాధిక, వైస్ ప్రిన్సిపల్ డా. స్రవంతి, అధ్యాపక బృందం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులను ప్రోత్సహించిన ఫిజికల్ డైరెక్టర్ డా.ఎన్ పద్మను అభినందించారు. విద్యతో పాటు అన్ని రంగాలలో విద్యార్థులు ముందుండాలని కోరారు.



# పెద్ది విమల భౌతిక దేహానికి నివాళులు అర్పించి

**అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



**నల్లబెల్లి/ అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి ):** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి రోండవ అన్న పెద్ది సమ్మిరెడ్డి భార్య పెద్ది విమల బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా గురువారం వారి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, అంతిమ యాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి, మాజీ ఎంపీపీ ఉడుగుల ప్రవీణ్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు క్యాతం శ్రీనివాస్, తెలంగాణ విజయ్, మాజీ సర్పంచులు నానెబోయిన రాజారాం యాదవ్, ఊరటి అమరేందర్, తంగెళ్ళ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వైనాల వీరస్వామి, జన్ను జయరావు, గోనెల నరహరి, మేడిపల్లి రాజు, హరీష్, బూస సదయ్య, సుభాష్, మామిళ్ళ గోపి, బంధుమిత్రులు, మండల గ్రామ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు విశాల సంఖ్యలో హాజరై పెద్ది విమల కి ఘనంగా నివాళులు అర్పించారు.

# రామప్ప ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలి

**- వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్ క్యాంప్ ను సందర్శించిన మంత్రి సీతక్క**






**వెంకటాపూర్/ ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** రామప్ప ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పాలని పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేటలోని హరిత కాటేజ్ లో వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్ క్యాంప్ శిక్షణలో భాగంగా గత తొమ్మిది రోజులుగా కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్,తెలంగాణ టూరిజం తెలంగాణప్రభుత్వం సహకారంతో నడుస్తున్న ఈ శిక్షణా శిబిరాన్ని మంత్రి సీతక్క సందర్శించారు.ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమాన్ని మంత్రి సీతక్క సందర్శించి శిక్షణ తీసుకుంటున్న వాలంటీర్స్ తో ముఖాముఖి మాట్లాడి వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క కాకతీయుల చరిత్ర గురించి నిర్వహిస్తున్న కార్యక్రమానికి రాష్ట్రం,విదేశాల నుండి వచ్చిన విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ..తన జీవితం లో ఏ విధంగా ఈ స్థితికి వచ్చాను ఇక్కడున్న ప్రాంత ప్రాముఖ్యత గురించి తెలుసు కోవడానికి వచ్చిన మీ అందరికీ అభినందనలు, మీరు ఇక్కడ నేర్చుకున్న ప్రతి అంశం ఇక్కడి నుండి వెళ్ళాక మీ ప్రదేశాల్లో కాకతీయుల గురించి వివరించాలని అన్నారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ పాండురంగారావు మాట్లాడుతూ..వరుసగా ఇది నాలుగవసారి వరల్డ్ హెరిటేజ్ క్యాంప్ రామప్పలో నిర్వహిస్తున్నామని ప్రతి సంవత్సరం వివిధ ప్రదేశాల నుండి వివిధ దేశాల నుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు కాకతీయుల కళా సంపద వారసత్వం వాటిని ఎలా కాపాడుకోవడం అనే అంశాలపై వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ మాట్లాడుతూ..మంత్రి సీతక్క పర్యాటక రంగానికి,మేడారం ఏ విధంగా అభివృద్ధి చెందడానికి ప్రయత్నిస్తున్నారో టూరిజం తెలంగాణలో ఏ విధంగా అభివృద్ధి చెందుతుందో, ముఖ్యంగా యూత్ కు ప్రజలకు పర్యాటకం ఏ విధంగా దోహదపడుతుందనే అంశాలగురించి వివరించారు. ఈరోజు శిక్షణలో భాగంగా ప్రొఫెసర్ వెంకట్ రెడ్డి ఎన్ఐటి నుండి వచ్చి జాగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టం మీద, సమ్మక్క సారక్క ట్రైబల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వైఎల్ శ్రీనివాస్ క్యాంపుకు వచ్చి వాలంటీర్స్ కు ముఖ్యమైన సలహాలు సూచనలు టూరిజం కల్చర్ హెరిటేజ్ పై వివరించారు. డాక్టర్ జి మహేష్ హెరిటేజ్ ఆఫ్ తెలంగాణపై ప్రసంగించారు.ఆ తర్వాత డాక్టర్ కుసుమ సూర్యకిరణ్ అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ తెలంగాణ టూరిజం ప్రొడక్ట్స్ తెలంగాణ టూరిజం ఏ విధంగా అభివృద్ధి చెందుతుంది తెలంగాణ టూరిజం యొక్క విశిష్టత గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ట్రస్ట్ ప్రొఫెసర్ పాండురంగారావు,డాక్టర్ కుసుమ సూర్యకిరణ్, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్, వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## నరకాసుర వధ ఉత్సవానికి తగిన బందోబస్తు ఏర్పాటు చేయండి

**- ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల్ల రవి**

**వరంగల్ సిటీ, అక్టోబర్ 16(ప్రజాజ్యోతి):** వరంగల్ నగరంలో అత్యంత ఘనంగా నిర్వహించే నరకాసుర వధ ఉత్సవానికి తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని డిసిపి రాయల ప్రభాకర్ రావు ని ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల్ల రవి కోరారు. ఈ సందర్భంగా క్రైమ్ అండ్ ట్రాఫిక్ డీసీపీ మాట్లాడుతూ ఈనెల 19వ తారీకున జరుగు నరకాసుర వధ ఉత్సవాలకు శాంతి భద్రతలు మరియు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేస్తామని అన్నారు.ఉత్సవంలో భాగంగా నరకాసుర ప్రతిమకు బాంబులను అమర్చి దహనం చేస్తామని, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని ప్రజా ప్రతినిధులు అధికారులు మరియు పెద్ద ఎత్తున ప్రజలు తిలకించడానికి విచ్చేస్తారని అధ్యక్షులు మరుపల్ల రవి డిసిపికి వివరించారు. వరంగల్ ఏసిపి శుభం ప్రకాష్,



ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ, మిల్స్ కాలనీ సిఐ బొల్లం రమేష్, ట్రాఫిక్ సిఐ సుజాతలకు నరకాసుర వధ ఉత్సవాలకు బందోబస్తు ఏర్పాటు చేయాలని వినతి పత్రములు అందించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు మరుపల్ల గౌతం, ఆవునూరి రామ్మూర్తి, దూడే బాలకొమురెల్లి, వనం మధు, శెట్టి మోహన్, మాటేటి శ్యామ్, మరుపల్ల శివ, కాటం సతీష్, ద్రౌపతి సురేష్ లు ఉన్నారు.

# ప్రాణం తీసిన 10000 రూపాయల అప్పు

**అన్నదమ్ముల మధ్య ఘర్షణ భార్య మృతి భర్త పరిస్థితి విషమం**



**నల్లబెల్లి /అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి ):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం కొండాపురం గ్రామంలో దారుణ సంఘటన చోటు చేసుకుంది. నల్లబెల్లి ఎస్సై వి. గోవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన అన్నదమ్ములు మేరగుత్తి రమేష్ - సురేష్లు కుటుంబ విభజన అంశంపై తీవ్ర వాగ్వాదానికి దిగారు. అక్టోబర్ 15వ తేదీ రాత్రి 8 గంటల సమయంలో రమేష్ తన తల్లి సమ్మక్కతో ఇంటి స్థలాన్ని పంచిపెట్టమని వాదించగా, అదే సమయంలో రమేష్ తమ్ముడు అయిన సురేష్ మధ్యలో జోక్యం చేసుకుని, "నేను ఇచ్చిన రూ.10,000 ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నావు అంటూ ఘర్షణకు దిగాడు.వాగ్వాదం తీవ్రంగా మారగా, కోపంతో ఉన్న సురేష్ ఇంట్లో ఉన్న కత్తితో తన అన్న రమేష్ పొట్ట భాగంలో. వీపు వద్ద పొడవగా, ఆపేందుకు ప్రయత్నించిన రమేష్ భార్య స్వరూపపై కూడా కత్తితో ఛాతీ భాగంలో పొడిచాడు.రమేష్, స్వరూపకు తీవ్ర గాయాలు కావడంతో తల్లి సమ్మక్క 108 అంబులెన్స్ ద్వారా వారిని నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే స్వరూప అదే రోజు రాత్రి సుమారు 10:20 గంటల సమయంలో ఆసుపత్రిలో మృతి చెందింది. రమేష్ ప్రస్తుతం ఎంజీఎం హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు.ఈ ఘటనపై స్వరూప కుమారుడు శివకుమార్ ఫిర్యాదు చేయగా, మేరగుత్తి సురేష్పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వి. గోవర్ధన్ తెలిపారు.

## జూబ్లీహిల్స్ లో మాగంటి సునీత గెలుపు నల్లేరు పై నడకే

**-తెలంగాణ ఉద్యమకారుడు పడాల వెంకటేశ్వర్లు**



**జనగామ(కొడకండ్ల)అక్టోబర్16(ప్రజాజ్యోతి):** జూబ్లీహిల్స్నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునిత గెలుపు నల్లెరు పై నడుకేనని తెలంగాణ సీనియర్ ఉద్యమకారుడు పడాల వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మదురా నగర్ డివిజన్ ఇంచార్జ్ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరావు ఆధ్వర్యంలో 139,140 బూతులలో మంత్రి ఎర్రబెల్లి తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధురానగర్లో 139,140 బూతులలో సున్నితమ్మకు బారీ మెజార్టీ కాయమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వినూత్న రీతిలో ప్రచారం చేయడం విశేమన్నారు, బడుగు బలహీన వర్గాలు, వ్యాపారులు, మహిళలు, యువకులు, విద్యావేత్తలు, సున్నితమ్మ గెలుపు కోసం కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు.

## కార్యకర్తల అభిప్రాయం మేరకే డిసిసి అధ్యక్షుడి ఎంపిక

**- ఏఐసీసీ పరిశీలకుడు నవజ్యోత్ పట్నాయక్**

**వరంగల్ సిటీ, అక్టోబర్ 16(ప్రజాజ్యోతి):**కార్యకర్తల అభిప్రాయం, సూచన మేరకు నిత్యం ప్రజల్లో ఉండే నాయకుడే వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరుగుతుందని ఏఐసీసీ పరిశీలకుడు నవ జ్యోత్ పట్నాయక్ అన్నారు. గురువారం



వరంగల్ బస్టాండ్ దగ్గరలోని ఓ ఫంక్షన్ హాల్ లో వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా పార్టీ (ఏఐసీసీ) పరిశీలకులుగా విచ్చేసిన నవజ్యోతి పట్నాయక్, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు పాల్గొన్నారు. వరంగల్ డీసీసీ అధ్యక్ష పదవి ఎన్నికకు సంబంధించిన సమావేశంలో డీసీసీ అధ్యక్ష పదవి కోసం వరంగల్ తూర్పులోని డివిజన్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, మహిళలు, కార్యకర్తల నుంచి ముగ్గురి నాయకుల పేర్లను సెలక్షన్ కోసం తీసుకున్నారు. అధ్యక్షుడు ఎన్నికల నిర్ణయం పార్టీ అధిష్టానం తీసుకుంటుందని ఆ నిర్ణయానికి ప్రతి ఒక్కరు కట్టుబడి పార్టీ అభివృద్ధి కోసం పనిచేయాలని ఈ సందర్భంగా నవజ్యోతి పట్నాయక్ కార్యకర్తలకు నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో తూర్పు నియోజకవర్గం కాంగ్రెస్ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ పోటీలను ప్రారంభించిన మేయర్

**వరంగల్ సిటీ, అక్టోబర్ 16(ప్రజాజ్యోతి):** అథ్లెటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని జేఎన్ఎస్ స్టేడియంలో 5వ ఇండియన్ ఓపెన్ అండర్- 23 అథ్లెటిక్స్ కాంపిటీషన్- 2025 పోటీలను నిర్వహించారు. గురువారం ఈ క్రీడా పోటీలను లోక్ సభ సభ్యురాలు డా.కడియం కావ్య జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ లతో కలిసి నగర మేయర్ గుండు సుధారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా అథ్లెటిక్స్ పరుగు పందెంలో విజయం సాధించిన విజేతలకు అతిథులు మెడల్స్ ను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు వరద రాజేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, జిల్లా స్పోర్ట్స్ అధికారి అశోక్, సీనియర్ అథ్లెట్ కిషన్ సి బి ఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# పేదల కలల్ని సాకారం చేసేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది

**- పేదల జీవితాల్లో వెలుగులు నింపేలా ఇంటి కలను సాకారం చేస్తాం**

**- అర్హులైన ప్రతి పేదవారికి విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం**

**- వెంకటాపూర్ లో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశానికి హాజరై ప్రారంభించిన మంత్రి సీతక్క**



**వెంకటాపూర్/ ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** పేదల కలల్ని సాకారం చేసేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటిసరఫరా,స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు బయ్యా ప్రమీల ఇందిరమ్మ ఇల్లును గురువారం మంత్రి సీతక్క, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల పథకం పేదల జీవనోపాధికి చిహ్నంగా నిలిచిందని మంత్రి సీతక్క అన్నారు. పేదల బాగోగుల పట్ల శ్రద్ధచూపడం అందులో భాగమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు అంటేనే ప్రజా ప్రభుత్వం గుర్తుకు వస్తోందని,పేద ప్రజల కలల ఇండ్ల రూపంలో ప్రతిబింబించడానికి ఈ పథకం దోహదపడిందని మంత్రి వివరించారు. ప్రజా ప్రభుత్వమే నిజమైన రైతు కూలీలకు అండగా నిలుస్తోందన్నారు. రైతును రాజుగా చూడాలనే సంకల్పంతోనే సన్నవరి వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నామని తెలిపారు. తొమ్మిది నెలల వ్యవధిలోనే రూ.21 వేల కోట్లతో రెండు లక్షల లోపు ఉన్న రైతుల రుణమాఫీ చేయడం,రూ.22,500 కోట్లతో 4.5లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరుచేయడం మూడు విడతల్లో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇండ్లు కట్టించేందుకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. అలాగే 7లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం,17 లక్షల పాత రేషన్ కార్డుల్లో కొత్త సభ్యుల పేర్లు నమోదు చేయడం వంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రజా ప్రభుత్వమే విజయ వంతంగా అమలు చేసిందని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమం రెండూ జోడెద్దుల్లా సమపాళ్లలో ముందుకు వెళ్తున్నాయని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించికేవలం కమిషన్‌ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టుపైనే దృష్టి పెట్టిందని విమర్శించారు. పేదల గౌరవప్రదమైన జీవనానికి ప్రతీకగా నిలిచే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# బుగులోని జాతర పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే గండ్ర సత్తన్న

**-బుగులోని జాతర పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,ఎమ్మెల్యే గండ్ర సత్తన్న**



**రేగొండ ప్రజాజ్యోతి అక్టోబర్ 16:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం బుగులోని జాతర పరిసరాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,వచ్చే నెలలో జరగబోయే బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,బుగులోని వెంకటేశ్వర స్వామి వారి జాతర బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని తిరుమలగిరి గ్రామ శివారులో ఉన్న కొండలపై స్వయంభుగా వెలసిన శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి వారు నియోజకవర్గ ప్రజలకు ఆరాధ్య దైవంగా ఉన్నారని అన్నారు. ప్రతి యేడు నవంబర్ మాసంలో కార్తీక పౌర్ణమికి 5 రోజుల పాటు జరిగే బుగులోని ఈ జాతరకు పూర్తయ్యేలా పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశించారు. జాతరకు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా అన్ని పనులు పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం తాగునీరు, పారిశుధ్యం, రవాణా, పార్కింగ్, విద్యుత్, వైద్య సేవలు తదితర అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. దేవాదాయ శాఖఆధ్వర్యంలోజరుగుతున్న జాతర, బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అధికారులు వివరాలు తెలియజేశారు. అధికారులు పరస్పర సహకారంతో జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి,వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్,ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ శ్వేత పంచాయతీరాజ్ ఈ ఈ వెంకటేశ్వర్లు,తహసీల్దార్ శ్వేతా,ఎంపిడిఓ వెంకటేశ్వర్లు,ఎంపిఓ రాం ప్రసాద్,భూపాలపల్లి వ్యవసాయ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య,ఎన్ ఎస్ ఆర్ సంస్థల అధినేత సంపత్ రావు,పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు,బుగులోని జాతర చైర్మన్ గంగుల రమణారెడ్డి,తిరుమలగిరి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మల విజేందర్,మాజి చైర్మన్ రొంటాల వెంకటస్వామి,జాతర అర్చకులు కుర్మాచలం వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ నాయకులు కట్ల మధుసూదన్ రెడ్డి, ఆకుతోట తిరుపతి,ధర్మకర్త మామిడాల సందీప్,తిరుమలగిరి గ్రామ శాఖ నాయకులు మంతెపూరి తిరుపతి,అశోక్,సిరంగి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి పై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 16:** గణపురం మండలంలోని చెల్పూర్ పాఠశాల నుండి ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం గా పదోన్నతిపై గాంధీనగర్ పాఠశాలకి వెళ్లిన కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి స్కూల్ అసిస్టెంట్ గా వెళ్లిన ఎస్ పద్మ రేఖ లను గురువారం ఎంపీపీ ఎస్ చెల్పూర్ పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కొలువుల అశోక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి లక్ష్మారెడ్డి అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాలచెల్పూర్ జిల్లా పరిషత్ పాఠశాల చెల్పూర్ ఉపాధ్యాయులందరూ పాల్గొన్నారు.

# దెబ్బ తిన్న పంటలకు నష్ట పరిహారం అందించాలి

**బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఊర నవీన్ రావు**

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 16:** భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలు అన్నదాత ను ఆగంచేసాయి వరి పత్తి మిర్చి మొక్కజొన్న పంటలు తీవ్ర నష్టాన్ని కలిగించాయి ముఖ్యంగా పొట్టదశలో వున్న వరి పంట ఎరుపు రోగం సోకి ఎండిపోతుంది పంటచేతికి వచ్చే సమయంలో ఈ నష్టం రైతులకు తీవ్రంగా దెబ్బతీసింది రైతులు అప్పులు చేసి సాగుచేసిన రైతులు నష్టంతో ఆవేదనకు గురియ్యారు కావున ప్రభుత్వం తక్షణం స్పందించి నష్టపోయిన అన్నదాతలు అందరికీ నష్టపరిహారం అందించాలని అన్నారు.



# మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్సీ సిరికొండ పరామర్శ

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 16:** గణపురం మండలంలోని అప్పయ్యపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ పల్లెబోయిన సదయ్య తల్లి పల్లెబోయినకొమురమ్మఇటీవలమృతిచెందగా వారి కుటుంబ సభ్యులను శాసనమండలి విపక్ష నేత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన చారి గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా కొమురమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణమాసం ముగింపు కార్యక్రమం

**జనగామ (కొడకండ్ల) అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి) :** ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా ముగింపు కార్యక్రమాన్ని గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో సీమంతాలు, అన్నప్రాసన, అక్షరాబ్యాసం కార్యక్రమాలు నిర్వహించటం జరిగింది. ముఖ్య అతిథిగా డిప్యూటీ తహసీల్దార్ పద్మజ, మెడికల్ ఆఫీసర్ భారతి, ఐకెపి ఏపిఎం నర్సయ్య, సిడిపిఓ సత్యవతి, సూపర్వైజర్ లు, తల్లులు, కిషోర్ బాలికలు, పిల్లలు, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు.



# పిలిస్తే కాదు తెలిస్తే బందులో పాల్గొనాలి

## బీసీ సమాజం ఇచ్చిన పిలుపుమేరకు బందు విజయవంతం చేయాలి

### గణపురం డిష్ సంఘము మున్నూరుకాపు సంఘము అధ్యక్షుడు బోట్ల శ్రీనివాస్ పటేల్

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 16:** బీసీ రిజర్వేషన్లను పెంచాలని దశాబ్దాలుగా మనం పోరాటం చేయటం మూలంగా రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను పెంచుతూ జీవో నెంబర్ విడుదల చేయడం జరిగింది. బీసీ రిజర్వేషన్ల పెంపును వ్యతిరేకిస్తూ రెడ్డి జాగృతికి చెందిన నేతలు మన రిజర్వేషన్లను కోర్టులో కేసులు వేసి అడ్డుకుంటున్నారు మనల్ని అడుగడుగునా అవమానిస్తున్నారు. 5% లేనటువంటి వాళ్లు 60% ఉన్న బీసీలను రాజకీయంగా అణచియాలని చూస్తున్నారు. బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించాల్సిన పార్టీలు బీసీల పట్ల చిన్నచూపు చూపుతూ తమాషా చేస్తున్నారు. ఇలాంటి కీలక



సమయంలో మన బీసీల భవిష్యత్తు కోసం మన జాతి ఆత్మగౌరవం కోసం హైకోర్టు తీర్పును నిరసిస్తూ అలాగే బిసి రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణలు కల్పించాలని ప్రధాన డిమాండ్లతో బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు ఈనెల అక్టోబర్ 18 తేదీన తెలంగాణ రాష్ట్ర బంద్కు పిలుపునివ్వడం జరిగింది. ఈ బంద్ రేపటి మన బిడ్డల భవిష్యత్తు కోసమే మన ఆత్మ గౌరవాన్ని చాటడానికి మన బీసీల ఐక్యతను మరొకసారి రుజువు చేస్తూ రేపటి నుండి 18న నిర్వహించే రాష్ట్ర బంద్ వరకు జరుగు కార్యక్రమాలన్నిటిని విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నాం. ఈ కార్యక్రమంలో బీసీ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సత్యం గెలుస్తుందనే నమ్మకం ప్రపంచానికి అందించిన గొప్ప గ్రంథం భగవద్గీత

-బుర్ర రమేష్ గౌడ్

**భూపాలపల్లి టౌన్, ప్రజాజ్యోతి అక్టోబర్ 16:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మంతెన సత్యనారాయణ రాజు ప్రకృతి వైద్యశాల విజయవాడలో ప్రముఖ సినీ ఫైట్ మాస్టర్స్ రామ్ లక్ష్మణ్ లను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి వారికి భగవద్గీత పుస్తకాలను మరియు శ్రీకృష్ణ జపమంత్ర బ్యాగును బహుకరించినారు. ఈ సందర్భంగా బుర్ర రమేష్ గౌడ్ మాట్లాడారు. ప్రపంచంలో మానవుల మనసు ప్రశాంతత కోసం జీవన సత్యాలు, ధర్మక్షేమ సమాజం కోసం ఎప్పుడూ ధర్మం గెలుస్తుందనే సత్యం ప్రపంచానికి అందించిన ఒక గొప్ప గ్రంథం భగవద్గీత అన్నారు. మరికొంత మంది ప్రముఖులు అంతర్జాతీయ యోగా గురువు, అంతర్జాతీయ మోటివేటర్, కౌన్సిలర్ అనేక ప్రపంచ దేశాలలో యోగా ప్రాముఖ్యతను భారతీయ యోగా విశిష్టతను వ్యాప్తి చేస్తున్న లంబ గ్రూప్ కంపెనీ యజమాని డాక్టర్ లంబాను కలవడం జరిగిందని, ఈ సందర్భంగా డాక్టర్ లంబా మాట్లాడుతూ అన్ని రోగాల నివారణకు యోగా చేయడం ఒక్కటే అత్యుత్తమైన వైద్యం అని అన్నారు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ లో దాదాపుగా యోగాలో ప్రకృతి వైద్య విధానంలో 20 డిగ్రీలను పూర్తి చేసి తెలుగు రాష్ట్రంలోనే కాక దేశంలోనే ప్రముఖ యోగా గురువు డాక్టర్ బైరి శ్రీనివాస్ ను గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. డాక్టర్ బైరి శ్రీనివాస్



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి యోగా బోధిస్తున్నారు. మరియు వారికి శిక్షణ ఇస్తున్నారు. ప్రకృతి వైద్యశాస్త్రంలో మరొక ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజును జిల్లా గ్రంధాల సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ వం ర్యా ద ప్ర ర్వ కం గా కలిశారు. లక్షలాదిమందికి పునర్జన్మనిస్తున్న ప్రకృతి వైద్య దేవుడు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు అనేక పేద కుటుంబాలకు ఉచిత వైద్యం అందిస్తున్నారని, దాదాపుగా 40 సంవత్సరాలుగా ప్రకృతి వైద్య విధానాన్ని ప్రపంచ స్థాయికి తీసుకొచ్చి, భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ నలుమూలల వ్యాప్తికి కృషి చేస్తున్నారన్నారు. డాక్టర్ బైరి శ్రీనివాస్ అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులచే యోగా చేయించినారన్నారు. అదేవిధంగా అంతర్జాతీయ వైద్యులు డాక్టర్ మనోజ్ గాదర మరియు మానసిక వైద్య నిపుణులు అనేక మంచి కార్యక్రమాలు నిర్వహించి అనేకమంది జీవితాలలో వెలుగు నింపిన డాక్టర్ వైశాలిని గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు.

## నిరుపేద,పేద,మధ్య తరగతి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే పథకం ఇందిరా మహిళా శక్తి

-ఏపీఎం ప్రేమ్ రాజ్

**ప్రజా జ్యోతి కొత్తపల్లి గోరి అక్టోబర్ 16:** రేగొండ,గోరుకొత్తపల్లి మండలంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందరికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమలయ్యే ప్రతి పథకం నిరుపేద,పేద ప్రజల అభివృద్ధికి ఈ ప్రాజెక్టు పనిచేస్తుందని ఆయన తెలిపారు.సభ్యులందరికీ చేరే విధంగాచూడడంప్రతిసామ్మాకసంఘసభ్యురాలుఆర్థికంగాఎదుగు టకుఆదాయ అభివృద్ధి కార్యక్రమాలను,చేపట్టుటకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి,పేదరికం అనే చీకటి పోవుటకు అందరూ కలిసికట్టుగా సమిష్టి నిర్ణయాలతో ముందుకెళ్లాల్సిన అవసరంఎంతైనా ఉందని ఏపీఎం ప్రేమ్ రాజ్ తెలియజేసినారు.ప్రతి సంఘం మరియు సభ్యులు పంచ సూత్రాలు పాటించినట్లయితే రెండు మండలాలు మోడల్ మండలాలుగాతీర్చిదిద్దేఅవకాశంఉందనితెలియజేయడమైనది.ప్రతి ఒక్కరు తీసుకున్న రుణాలను వృధా ఖర్చులు పెట్టకుండా ఆదాయభివృద్ధి కార్యక్రమాలపై పెట్టుబడి పెట్టి నట్లయితే అవకాశం ఉంటుందని తెలియజేశారు.ప్రభుత్వం ద్వారా మహిళల సంక్షేమం కోసం ఇస్తున్న పథకాలతో పాటు బ్యాంకుల ద్వారా రుణాలు పెంచుట శ్రీనిధి రుణాలు పెంచుట సిఐఎఫ్ ఇప్పించుట ప్రతి ఒక్కరు ఆర్థికంగా అభివృద్ధి అవుటకు సహాయం చేస్తూశిక్షణలో అవసరం ఉన్నవారికి శిక్షణను ఇప్పించుటకు,వారి




నైపుణ్యాలను గుర్తించి నైపుణ్యత కలిగిన వారిని వారి కి ఇష్టమున్న ఎంటర్ప్రైజెస్ స్థిరపడే విధంగా అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలని ఆయన కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో జనని మండల సమైక్య కొత్తపల్లి గోరి మండలం పాలకవర్గ సభ్యులు మమత, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు సిహెచ్ రాజుపాల్,మహేందర్ అన్ని గ్రామాల సమైక్య అధ్యక్షులు మండల సమ్మెకు అకౌంటెంట్ స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి టౌన్ బీసీ జే.ఏ.సీ కమిటీ ఏర్పాటు

### చైర్మన్ గా పైడిపల్లి రమేష్

### కో కన్వీనర్ క్యాతరాజు సాంబమూర్తి ,కోఆర్డినేటర్ గా శేఖర్ నాని



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, అక్టోబర్ 16:** గురువారం రోజున జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అన్ని బిసి కుల సంఘాలు, సామాజిక కార్యకర్తలు మరియు వివిధ రాజకీయ పార్టీల బీసీ ముఖ్య నాయకులు కలిసి సమావేశం ఏర్పాటు చేసుకొని నూతనంగా భూపాలపల్లి జిల్లా టౌన్ జేఏసీ కంపెనీ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కమిటీ యొక్క ముఖ్య ఉద్దేశం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం. దీనికోసం అన్ని రాజకీయ పార్టీల బీసీ నాయకులు ఒకే వేదిక పైకి వచ్చి బీసీలకు రావాల్సిన 42 శాతం రిజర్వేషన్ రాజ్యాంగపరంగా షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద ఒత్తిడి తీసుకురావడం కోసం ఈ వేదికను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సంఘం యొక్క కమిటీ చైర్మన్ గా పైడిపల్లి రమేష్, వర్కింగ్ కమిటీ చైర్మన్ అందే భాస్కరాచారి ,జోగు బుచ్చన్న ,కో కన్వీనర్ గా గుమ్మడి ప్రదీప్ పటేల్ క్యాతరాజు సాంబమూర్తి, మేకల సంపత్ యాదవ్, అమృత అశోక్ పోతర్ల మల్లికార్జున్ ,బర్లగట్టయ్య, నలిగేటి సతీష్ తో పాటుగా కోఆర్డినేటర్ శేఖర్ నాని మరియు మహిళా కమిటీ నాయకుడిగా మేకల రజిత జయ పద్మ బి పద్మలను ఎన్నుకోవడం జరిగింది. కమిటీ ఎన్నికైన అనంతరం నాయకులందరూ కలిసి ఈనెల 18న బందుకు పిలుపునివ్వడం జరిగింది అలాగే పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మహబూబ్నగర్ గ్రామము లో విద్యుత్తు అధికారుల పొలం బాట

### ఏ డి ఈ నటరాజ్



**రాయపర్తి అక్టోబర్ 16 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మహబూబ్నగర్ లోపొలం బాట కార్యక్రమం లో భాగంగా రాయపర్తి సెక్షన్ లోని మహబూబ్ నగర్ గ్రామం లో గురువారం 2 100 కే వి ఏ ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తు చేయడం జరిగింది. అదే విధంగా లూజు లైన్ ఉన్న చోట మిడిల్ పోల్ లు, ఓవర్ లోడ్ వున్న దగ్గర ఇంకో 25 కె వి ఏ ట్రాన్స్ఫార్మర్ లు ఏర్పాటు చేయడం జరిగింది. రైతులు ఎవరైనా ట్రాన్స్ఫార్మర్ వద్ద ఏలాంటి సమస్య అయినా విద్యుత్ సిబ్బంది తో తెలియజేసి పని చేయించుకోగలరు.ఈ కార్యక్రమం లో వర్ధన్నపేట ఏ డి ఈ నటరాజ్, సబ్ ఇంజనీర్ విక్రమ్, లైన్ మెన్ వెంకన్న, ప్రవీణ్, రాజశేఖర్, రైతులు పెండ్లి రాజు, మహేష్, రాజు పాల్గొన్నారు.

## భూపాలపల్లి బీసీ జేఏసీ మహిళా చైర్మన్ గా రజిత

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 16:** భూపాలపల్లి జిల్లా బిసి జేఏసీ మహిళా చైర్మన్ గా గణపురం మండలానికి చెందిన మేకల రజిత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ప్రకటించారు.జేఏసీమహిళా కమిటీ చైర్మెన్ గా మేకల రజితవర్కింగ్ చైర్మెన్ గా పద్మ కన్వీనర్ బి పద్మ లు ఎన్నికయ్యారు. ఈనెల 18న నిర్వహించ తలపెట్టిన బీసీ జేఏసీ బంద్ ను విజయవంతం చేయాలని మహిళా చైర్మన్ మేకల రజిత విజ్ఞప్తి చేశారు.



## నేటి విద్యుత్ వినియోగదారుల సదస్సును సద్వినియోగం చేసుకోవాలి

**సిజిఆర్ఎఫ్- చైర్ పర్సన్, ఎన్ .వి.వేణుగోపాల చారి**

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 16:**

నేడు శుక్రవారం రేగొండ అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయ ఆవరణలో విద్యుత్‌వినియోగదారులలోకల్‌కోర్టు నిర్వహించనున్నట్లు టీజీఎన్పిడిసిఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్పర్సన్‌ఎన్ .వి.వేణుగోపాల చారి,లి తెలిపారు. ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చటం, వోల్టేజీ హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీసు పేరు మార్పు, వాడకానికన్న హెచ్చు మొత్తంతో గల బిల్లులు, కేటగిరి మార్పు, సర్వీస్ రద్దు మొదలగు వాటికి సంబంధించి విద్యుత్ వినియోగదారులు వ్రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చని ఆయన తెలిపారు. ఈ ఫిర్యాదులు ఉదయం గం.10.30 నుండి మధ్యాహ్నం గం.1.00 వరకు స్వీకరించబడునని అన్నారు. ఈ సదస్సులో భూపాలపల్లి టౌన్, భూపాలపల్లి రూరల్, గణపురం(ములుగు), రేగొండ , గోరికొత్తపల్లి మండలాల ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుకోవచ్చని. టీజీఎన్పిడిసిఎల్ విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని శ్రీ.ఎన్ వి వేణుగోపాల చారి విజ్ఞప్తి చేశారు. పూర్తి వివరాలకు సెల్ నం. 8712481311బి కె. రమేష్ (మెంబర్-టెక్నికల్) సెల్ నం. 8712481314బి ఎన్. దేవేందర్ (మెంబర్ ఫైనాన్స్), సెల్ నం. 8712481316 ఏం. రామ రావు (ఇండిపెండెంట్ మెంబర్) సెల్ నం.8712481485 లను సంప్రదించాలని అన్నారు.


## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ల పట్టివేత

**కొడకండ్ల, అక్టోబర్16 (ప్రజాజ్యోతి) :**

ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్ లను గురువారం పట్టుకుని కేసు నమోదు చేసినట్లు కొడకండ్ల ఎస్ఐ చింత రాజు తెలిపారు. ఎస్సై రాజు పెట్రోలింగ్ లో ఉండగా ట్రాక్టర్ లను ఆపి తనిఖీ చేయగా దేవరుప్పుల నుండి కొడకండ్లకు ఇసుక తరలింపునకు ఎలాంటి అనుమతులు లేకపోవడంతో పట్టుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. డ్రైవర్లు దేవరుప్పుల దాదాసాహెబ్ కాలనీకి చెందిన ఎస్.కె హైదర్ (35), ట్రాక్టర్ టిఎస్ 27 ఈ 1515, స్టేషన్ఘన్పూర్ రంగరాయగూడానికి చెందిన ఎస్.కె హుస్సేన్ (28), ఎస్.కె దిలీప్ ( 21), ట్రాక్టర్ ఓనర్స్ ఎస్.కె.హైదర్, ఎస్.కె. సుబాన్ (45)ల పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజు తెలిపారు.

## నేడు కిట్స్ లో ప్రారంభం కానున్న సమశోధిని-25 జాతీయ సాంకేతిక సింపోజియం

**హసన్‌పర్తి, అక్టోబర్-16 (ప్రజాజ్యోతి):**కాకతీయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, వరంగల్ (కిట్స్-వరంగల్)లో ఇవాళ్టి నుండి రెండు రోజులపాటు జాతీయ స్థాయి విద్యార్థి సాంకేతిక సింపోజియం "సమశోధిని'25" అంగరంగ వైభవంగా ప్రారంభం కానుంది.ఈ కార్యక్రమాన్ని ఐఎస్‌టిఈ కిట్స్ విద్యార్థి చాప్టర్, సాక్ టెక్నికల్ క్లబ్, 10 విభాగాలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు.ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ నార్తర్న్ టూల్ అండ్ ఎక్విప్‌మెంట్ సంస్థ టాలెంట్ ఎంగేజ్‌మెంట్ లీడ్ శ్రీ ఫణిధర్ సంగం హాజరవుతారు. సభకు రాజ్యసభ సభ్యుడు, కిట్స్ ఛైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీకాంతరావు అధ్యక్షత వహించగా, కోశాధికారి శ్రీ పి. నారాయణరెడ్డి పాల్గొంటారు.ఈ సింపోజియం థీమ్ "ఊహ నుండి ఆవిష్కరణ" అని ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. వేణుమాధవ్ తెలిపారు. విద్యార్థులు నూతన ఆవిష్కరణలు, సాంకేతిక నైపుణ్యాల మార్పిడి ద్వారా తమ ప్రతిభను చాటుకునే అద్భుత వేదికగా ఇది నిలుస్తుందని పేర్కొన్నారు.డీన్ స్టూడెంట్ ఎఫైర్స్ ప్రొఫెసర్ ఎం. శ్రీలత, ఐఎస్‌టిఈ చాప్టర్ ఛైర్మన్ డా. టి. మధుకర్ రెడ్డి, డా. ఎస్. సునీల్ ప్రతాప్ రెడ్డి, డా. బి. విజయ్ కుమార్, డా. డి. ప్రభాకర చారి, డీన్‌లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థి ప్రతినిధులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేశారు. రెండు రోజుల ఈ టెక్‌ఫెస్ట్‌లో దేశవ్యాప్తంగా 4000 మందికి పైగా విద్యార్థులు పాల్గొననున్నారు.




# రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం : ఎమ్మెల్యే కడియం

- రైతులు దళారుల వద్ద నష్టపోవద్దనే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- ధాన్యం కొనుగోలుకు 23వేల కోట్లు ఖర్చు చేయనున్న ప్రభుత్వం
- సీజన్ కు 4నుండి 5వేల కోట్ల నష్టాన్ని భరిస్తూ రైతుకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం
- ఈ సీజన్ నుండి మద్దతు ధరతో పాటే బోనస్ కూడా రైతుల ఖాతాలలో జమ
- రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండాలి



**స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 16 ( ప్రజాజ్యోతి ) :-**

స్టేషన్ ఘనపూర్ మండలం నమిలిగొండ మరియు స్టేషన్ పట్టణ పరిధిలోని శివునిపల్లి లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా త్రాగు నీరు, విద్యుత్ లైట్లతో పాటు ఇతర ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తడవకుండా సరిపడా టార్పాలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. మహిళలకు ఉపాధి కల్పించాలి మహిళా సంఘాలను బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతోనే మహిళా సంఘాలకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వకూడదని ఎవరైనా డబ్బులు అడిగితే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలోనే ధాన్యం అమ్ముకోవాలని, దళారుల వద్దకు వెళ్లి నష్ట పోవద్దని సూచించారు. మొదటి గ్రేడ్ రకం ధాన్యానికి 2389రూపాయలు, రెండవ గ్రేడ్ ధాన్యానికి 2369 రూపాయల మద్దతు ధరను ప్రభుత్వం అందిస్తున్నట్లు వివరించారు. ఈ సీజన్లో రైతులకు మద్దతు ధరతో పాటే బోనస్ డబ్బులు కూడా రైతుల ఖాతాలలో వారం రోజుల లోపలనే జమ కానున్నాయని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని, రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం అమ్మాలని కోరారు.రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. దేశంలోనే ఎక్కడా లేని రైతు సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రుణ మాఫీ చేయడం, 9 రోజుల్లో 9వేల కోట్లు రైతులకు పెట్టుబడి సాయం అందించడం ఒక చరిత్ర అని కొనియాడారు. సన్నాలకు 500 రూపాయల బోనస్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేస్తూ రైతులకు అండగా ప్రభుత్వం నిలబడుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లకు 23 వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేయనుందని, సీజన్ కు 4 నుండి 5 వేల కోట్ల నష్టాన్ని భరిస్తూ కూడా రైతులకు పక్షాన ప్రభుత్వం నిలుస్తుందని తెలిపారు. నమిలిగొండ గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని అందుకు గ్రామస్తుల సహకారం అవసరమని అన్నారు. నమిలిగొండ గ్రామ ప్రధాన రహదారి ఇరుకుగా ఉందని ఆ రోడ్డును వెడల్పు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. రోడ్డు వెడల్పు చేయడానికి గ్రామస్తులు సహకరించాలని కోరారు. రోడ్డు వెడల్పు పనులకు ఇప్పటికే 60 లక్షలు మంజూరు అయ్యాయని అన్నారు. గ్రామస్తులు అందరు సహకరిస్తే సంక్రాతి నాటికీ ఆ 60 లక్షలతో పాటు 60లక్షలు మంజూరు చేసి మొత్తం 1కోటి 20లక్షలతో గ్రామం ప్రారంభం నుండి సబ్ స్టేషన్ వరకు సిసి రోడ్డు నిర్మాణం చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. అలాగే స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి 50 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. త్వరలోనే అభివృద్ధి పనులు ప్రారంభం అవుతాయాని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, ఆర్డీవో, డిఆర్ డివో, తహసీల్దార్, ఎంపిడివో, ఏఈవో, డిపిఎం, ఎపిఎం, మహిళా సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తరిగొప్పుల మండల కేంద్రం లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**తరిగొప్పుల అక్టోబర్ 16 ప్రజాజ్యోతి న్యూస్ :**

మండల పరిధిలోని అబ్దుల్ నాగారం గ్రామం లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను గురువారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మరియు చేర్యాల వ్యవసాయ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ఐకెపీ కేంద్రాల ద్వారా మాత్రమే తమ ధాన్యాన్ని విక్రయించాలని, మధ్యవర్తుల మాయలో పడవద్దని మద్దతు ధర అందేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చెయ్యాలి అని తెలిపారు.

ఈ కార్యక్రమంలోమండల బీఆర్ఎస్ అధ్యక్షులు జగన్మోహనరెడ్డి, మాజీ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ సంపత్ రెడ్డి, జడ్పీటీసీ వెంకట్ రెడ్డి, జర్గిరెడ్డి జుమ్లాల్ బుస యాదగిరి రాజయ్య రాజేశం, సుదర్శన్ సుధీర్ ప్రభుదాస్, యాదగిరి, జైపాల్, లింగం తదితరులు ఉన్నారు. అక్కరాజుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏపీఎం నరేందర్ మరియుఎంపీడీఓ రవీందర్ రెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల ద్వారా విక్రయిస్తే మద్దతు ధరతో పాటు



పారదర్శకంగా కొనుగోలు జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెంటర్ ఇంచార్జి రమచంద్రం సీసీ రాములు, అర్ఐ ఆంధ్రయ్య జీపీఓ మంజుల కార్యదర్శి రత్న, కారోబార్ అక్తర్, మహిళా సంఘం అధ్యక్షురాలు మంచినీళ్ల రాజ్యలక్ష్మి రేణుక మానస రమ్య రెయిన్‌బో యూత్ మాజీ అధ్యక్షులు అంకం రాజు, తాటి శ్రీనివాస్, మంచినీళ్ల రమేష్, ప్రభాకర్, రైతులు రమేష్, కర్నాకర్,కాంగ్రెస్ గ్రామ యూత్ అధ్యక్షులు బొగం చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# భర్తను ఉరివేసి చంపిన భార్య

**ధర్మసాగర్, అక్టోబర్ 16, (ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం పెద్ద పెండ్యాలలో భయానక ఘటన వెలుగుచూసింది. కుటుంబ కలహాల నేపథ్యంలో భార్య భర్తను ఉరివేసి చంపిన ఘటన గ్రామంలో కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే పెద్ద పెండ్యాల గ్రామానికి చెందిన రాజారపు అశోక్(31) జనగామలోని ఒక హోటల్లో పని చేసేవాడు. తన భార్య యాదలక్ష్మి కూలి పనికి వెళ్తూ ఉండేది. రాజారపు అశోక్‌రోజూ తన భార్య యాదలక్ష్మితో గొడవపేవాడని ఈ కారణంగా గురువారం సాయంత్రం 6గంటల సమయంలో యాదలక్ష్మి చీరతో అశోక్‌ను ఉరివేసి చంపింది. సమాచారం అందుకున్న ధర్మసాగర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతుని తండ్రి రాజారపు వెంకటయ్య ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ధర్మసాగర్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రావు తెలిపారు. మృతునికి ఇద్దరు ఆడ పిల్లలు, ఇద్దరు మగపిల్లలు ఉన్నారు.

# పగడాల పరామర్శ



**పరకాల,అక్టోబర్ 10,(ప్రజా జ్యోతి):** పరకాల నియోజకవర్గం నడికూడ మండలం రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన పెండ్లి కొమురమ్మ, పొన్నాల రాజయ్యలు ఇటీవల మరణించగా గురువారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సహాయం అందజేసిన బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ .పగడాల కాళీ ప్రసాద్ రావు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల అధ్యక్షులు ఎరుకల దివాకర్, బూత్ అధ్యక్షుడు ఎడాకుల కృష్ణ, ఉపాధ్యక్షుడు పెండ్లి రవీందర్, సీనియర్ నాయకులు గూడ శ్రీనివాస్, కడుధుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిపై అనుచిత మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు

**భీమదేవరపల్లి: అక్టోబర్ 16 ,(ప్రజా జ్యోతి):** సోషల్ మీడియాలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తులపై ముల్కనూర్, వంగర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. బిఆర్ఎస్ మహిళా నాయకురాలు చింతల గీతారెడ్డి , రఘువీర్ ,ఎంగిడి లక్ష్మణ్, అను వ్యక్తులు సామాజిక మాధ్యమాలలో మంత్రిపై తప్పుడు ఆరోపణ ,అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఫోటోలు వీడియోలు సామాజిక మాధ్యమాలలో ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముల్కనూర్ ,వంగర పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు చేశారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిదురాల స్వరూప, ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొక్కల ప్రవంతి మండల ప్రధాన కార్యదర్శి సుహాసిని, మహిళ కాంగ్రెస్ నాయకులు శారద ,మంజుల, ఒల్లాల రమేష్ ,మర్రి దేవరాజు, బత్తిని శ్రీనివాస్, గడ్డం సంతోష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. చేసిన వారిపై పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు




# పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

## ముందస్తు జాగ్రత్తలే రక్ష పశుసంవర్ధక శాఖ డాక్టర్ శశాంక్ రెడ్డి



**తరిగొప్పుల, అక్టోబర్ 15:** తెలంగాణ ప్రభుత్వం కేంద్రం ప్రభుత్వం సహకారంతో పశు వైద్యశాఖ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో లో పశువులకు ఉచితంగా గాలి కుంటూ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం అక్టోబర్ 15 నుండి నవంబర్ 24 వరకు టీకాల కార్యక్రమం జరుగుతున్నది దానిలో భాగంగా జనగామ జిల్లా తరిగొప్పుల మండల పరిధిలో సోలిపురం గ్రామం లో పశువుల సంరక్షణ కోసం ఎఫ్ఎమ్‌డి టీకా శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో బ్లాక్ బఫెలోస్ 90, వైట్ ఆవులు మరియు ఎద్దులు కలిపి మొత్తం 125 పశువులకు ఉచిత టీకాలు వేయడం జరిగింది. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ వి.ఎ.ఎస్. శశాంక్ రెడ్డి మాట్లాడుతూ, “పశువుల ఆరోగ్య సంరక్షణకు తగిన జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. రైతులు కచ్చితమైన మార్గదర్శకాలను అనుసరిస్తే, వ్యాధి ప్రభావాన్ని తగ్గించవచ్చు” అని పేర్కొన్నారు. గాలి కుంటు సోకిన పశువుల ఉష్ణోగ్రత 104-106 వరకు ఉండి, నోరు, నాలుక, పెదవులు, చిగుళ్లు, కాలి గిట్టల దగ్గర బొబ్బలు వస్తాయి. 24 గంటలలో అవి పగిలి పుండ్లుగా మారతాయి. పశువులు నోటిలో పుండ్ల నొప్పి కారణంగా మేత తినలేక, నీరసించిపోతాయి. నోటి నుంచి లాలాజలం కారుతుంటుంది. కాలి గిట్టల్లోని పుండ్లు వల్ల పశువులు సరిగ్గా నడవలేవు. వ్యాధి సోకిన తరువాత పాలు ఇవ్వడం తగ్గుతుంది. లేత వయస్సు గల పశువులకు మరణ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. కొన్ని పశువుల్లో బొబ్బలు పొదుగుపైన ఏర్పడితే పొదుగు వాపునకు దారి తీస్తుంది. చికిత్స కోసం పశువుల నోరు, కాలి గిట్టల మధ్య ఏర్పడిన పుండ్లను పొటాషియం పర్మాంగనేట్ ద్రావకంతో శుభ్రంగా కడగాలి. తరువాత బోరోగ్లిజరిన్ పేస్టను పుండ్లపై రాయాలి. పెన్సిలిన్ వంటి యాంటీబయోటిక్ మందులను పశువులకు అందించాలి. హోమియోపతిలోనూ వ్యాధి నివారణకు మందులు ఉన్నాయి. **గాలికుంటూ నివారణ** పశువుల పాకలను శుభ్రంగా ఉంచుకోవాలి నాలుగు నెలల వయస్సు దాటినా దూడలు పెద్ద పశువులను సంవత్సరానికి రెండు సార్లు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి. ఈ కార్యక్రమంలో ఓ.ఎస్. నాగరాజు, గోపాలమిత్ర రామకృష్ణ, మహేష్ తదితరులు రైతులు పాల్గొన్నారు.

# హసన్‌పర్తి మండల సీనియర్ రిపోర్టర్ కనుకుంట్ల సతీష్‌కు పితృవియోగం



**హసన్‌పర్తి, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి):** హసన్‌పర్తి మండల సీనియర్ రిపోర్టర్, ఫోటోగ్రాఫర్ కనుకుంట్ల సతీష్ తండ్రి కనుకుంట్ల ముత్తయ్య గురువారం స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. ముత్తయ్య మృతదేహాన్ని చివరి దర్శనార్థం ఇంటిలో ఉంచగా, మండలవ్యాప్తంగా పత్రికా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, బంధుమిత్రులు, స్థానిక ప్రజలు, ఫోటోగ్రాఫర్లు హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముత్తయ్య సేవలను స్మరించుకుంటూ సహచర జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు ప్రగాఢ సంతాపం తెలిపారు. దివంగత ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

# హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్, రిజిస్టరింగ్ అథారిటీ సమావేశం

## ప్రైవేట్ ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టాన్ని తప్పనిసరిగా పాటించాలి : జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్




**హన్మకొండ 16 అక్టోబర్ (ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లాలోని ప్రైవేట్ క్లినిక్ లు, ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం నియమాలను తప్పనిసరిగా పాటించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్, రిజిస్టరింగ్ అథారిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఐఎంఎ, తానా, గైనకాలజిస్ట్ అసోసియేషన్, డెంటల్, ఆయుర్వేదిక్, హోమియో, యునాని, ఫిజియోథెరపి అసోసియేషన్ల ప్రతినిధులతో ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు క్లినిక్ లు, ఆసుపత్రుల ఏర్పాటు, నిర్వహణ, అనుమతులు, ఫీజుల పట్టిక, ఫైర్ సేఫ్టీ, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా ఆసుపత్రులు, క్లినిక్ లు నిర్వహించవద్దని, చట్టం నియమాలకు అనుగుణంగా నిర్వహించడంలో అసోసియేషన్లు సహకరించాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రుల వద్ద పార్కింగ్ సమస్యలు తలెత్తుతున్నాయని, వీటిపై తరచుగా ఫిర్యాదులు అందుతున్నాయని అన్నారు. ఆసుపత్రిల వద్ద సరైన పార్కింగ్ స్థలం ఉండే విధంగా ఆసుపత్రుల యాజమాన్యాలు చూసుకోవాలన్నారు. కొత్తగా ఏర్పాటు చేసే ఆస్పత్రులకు ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్మించాలని, ఆక్యుపెన్సి సర్టిఫికెట్ ను తప్పనిసరిగా తీసుకోవాలని, ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తేనే ఆసుపత్రులకు అనుమతులు ఇవ్వబడతాయన్నారు. అదేవిధంగా కాలుష్య నియంత్రణ మండలి ( పి సి బి ) మార్గదర్శకాల ప్రకారం బయో మెడికల్ వేస్ట్ చార్జీలను ఆసుపత్రుల వద్ద తీసుకోవాలని సంబంధిత ఏజెన్సీని ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వైద్య సేవల నిమిత్తం ఆస్పత్రులు, క్లినిక్ లకు వచ్చే రోగులకు రాసే చీటీ లో కాంపోజిషన్ తో పాటు మందుల వివరాలు అర్థమయ్యే విధంగా పెద్ద అక్షరాల( క్యాపిటల్ లెటర్స్)తో చీటీలో వైద్యులు తప్పనిసరిగా రాయలన్నారు. ప్రతి ఆసుపత్రిలో వైద్య సేవల రుసుమును తెలియజేసే విధంగా ఛార్జీల పట్టిక ప్రదర్శించాలన్నారు. సమావేశంలో చర్చించిన విధంగా ఛార్జీ ల పట్టిక ప్రదర్శనతో పాటు, క్యాపిటల్ లెటర్స్ తో ప్రిస్క్రిప్షన్ రాసే విధంగా ఐఎంఎ, తానా అసోసియేషన్ల సభ్యులకు తెలియజేస్తామని ఆ అసోసియేషన్ల ప్రతినిధులు కలెక్టర్ కు సమాధానమి చ్చారు. ప్రతి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, జిమ్ సెంటర్లు, అవసరమైన ఇతర చోట్ల సిపిఆర్ ప్రాముఖ్యతను గురించి తెలియజేస్తూ శిక్షణ ఇవ్వడానికి అసోసియేషన్లు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ఆరోగ్యాంశాలకు సంబంధించి ప్రజలు, విద్యార్థులకు అవగాహన కల్పించడానికి భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ విషయమై అసోసియేషన్ ల ప్రతినిధులు స్పందిస్తూ ఆరోగ్య అంశాలకు సంబంధించి అవగాహన కార్యక్రమాలలో పాల్గొంటామని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగార్జున రెడ్డి, రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి, గైనకాలజిస్ట్ ల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ రాధిక, ఐడిఏ అధ్యక్షుడు డాక్టర్ ప్రీతం రెడ్డి, ఆయుర్వేదిక్ అసోసియేషన్ ప్రతినిధి డాక్టర్ రవీందర్, హోమియో అసోసియేషన్ ప్రతినిధి డాక్టర్ సుధాకర్ రావు, ఫిజియోథెరపీ అసోసియేషన్ ప్రతినిధి సురేష్ కుమార్, స్టాటిస్టికల్ అధికారి ప్రసన్న కుమార్, డెమో అశోక్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మాల మహానాడు జాతీయ అధ్యక్షుడిని కలిసిన రాజభద్రయ్య



**హసన్‌పర్తి, అక్టోబర్ 16 (ప్రజావార్త):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంలో టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య, జాతీయ మాల మహానాడు అధ్యక్షుడు గొల్ల అరుణ్‌కుమార్‌ను హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజభద్రయ్య, అరుణ్‌కుమార్‌కు పూల బొకే అందించి, శాలువాతో సత్కరించారు. మాల మహానాడు తరపున జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు అధ్యక్షుడు అరుణ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొద్దు ప్రసాద్, విష్ణు, యాకస్వామి, శ్రీనివాస్, మంచాల దామోదర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే రాష్ట్ర మాల మహానాడు మహిళా అధ్యక్షురాలు బందెల యాదలక్ష్మి, హైదరాబాద్-సికింద్రాబాద్ జోన్ అధ్యక్షులు మంచాల దామోదర్, మాల మహానాడు నాయకులు కోడం విష్ణు, బావండ్లపల్లి మహేష్‌కుమార్ లు హాజరయ్యారు.

# పోషకాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం ఎం పి కడియం కావ్య




**హన్మకొండ 16 అక్టోబర్ (ప్రజాజ్యోతి):** హన్మకొండ జిల్లా స్థాయి పోషణ మాసం కార్యక్రమం లో మహిళలు, కిషోర బాలికలు, చిన్న పిల్లలు పోషకహారం తీసుకోవడం వల్ల ఆరోగ్య సమాజం నిర్మించగలం అని పార్లమెంట్ సభ్యురాలు ఎం పి కడియం కావ్య అన్నారు. గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి పోషణ మాసం ముగింపు కార్యక్రమానికి హాజరై ప్రతీ ఒక్కరు స్థానికంగా లభించే ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు తోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ, గర్భిణీలు, బాలింతలు, 0-5 సంవత్సరాల పిల్లలందరు అంగన్వాడీ సేవలను పొందాలని అన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగాగర్భిణులకుసీమంతాలు,చిన్నపిల్లలకుఅన్నప్రాసనమరియ ఙఅక్షరాభ్యాస నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా సంక్షేమ అధికారి జే.జయంతి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఏ అప్పయ్య, డి ఆర్ డి ఓ ఎస్. శ్రీను, ఆయుష్ డిపార్ట్మెంట్ నుండి డి పీ ఎం భాను ప్రకాష్, కృషి విజ్ఞాన్ కేంద్రం శాస్త్రవేత్త అరుంజ్యోతి, సీడీపీవో లు విశ్వజ, స్వాతి ,స్వరూప,బి ఆర్ బి కోఆర్డినేటర్ అవంతి , యు డి సి వెంకట్రాం, ఈ ఓ సింధురాణి, సూపెర్వైసోర్స్, పోషణ అభియాన్ టీం, ఆల్ వింగ్స్ కోఆర్డినేటర్స్ మరియు అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

# 18న రాష్ట్ర బంద్ ను జయప్రదం చేయండి

**బీసీల 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టే కు నిరసనగా రాష్ట్ర బంద్**

**అన్ని సంస్థలు రాష్ట్ర బంద్ కు సహకరించాలి**

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు**



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి)** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టే కు వ్యతిరేకంగా తేదీ 18 అక్టోబర్ శనివారం రోజున రాష్ట్ర బంద్ నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు తెలిపారు గురువారం రోజున సిరిసిల్ల ప్రెస్ క్లబ్లో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంఘాలతో అఖిలపక్ష సమావేశం పర్శ హన్మాండ్లు ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ సమావేశంలో అక్టోబర్ 18న జరిగే రాష్ట్ర బంద్ మద్దతిస్తున్నట్లు అన్ని ప్రజా సంఘాలు తెలియజేశాయి, ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 18న జరిగే రాష్ట్ర బంద్ కురాష్ట్ర వ్యాప్తం గా బిజెపి, బి ఆర్ యస్, టీ జె యస్,సిపిఐ, సిపిఎం, సిపిఐ, ఎంఎల్ న్యూడెమోక్రసీ,ఎంఆర్పిఎస్ సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయాని అందులో భాగంగా రాష్ట్ర బంద్ లో భాగం గా సిరిసిల్ల జిల్లా బంద్ కు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అంబేద్కర్ సంఘాలు, అన్ని బీసీ కుల సంఘాలు, ఎమ్మార్పీఎస్, అన్ని రాజకీయ పార్టీలు వద్ద తెలిపాయని ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు తెలిపారు, శనివారం రోజు జరిగే బంద్ కు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంతోపాటు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలు , కళాశాలలు, మిగతా విద్యాసంస్థలు, ఆర్టీసీ, హోటల్స్ అన్ని వ్యాపార సంస్థలు మూసివేసి బందుకు సహకరించాలని ఈ సందర్భంగా అఖిలపక్ష ప్రతినిధులు పిలుపునిచ్చారు ,అగ్రవర్ణాలకు మేము వ్యతిరేకం కాదని ఒకరిద్దరూ అగ్రవర్ణ వ్యక్తులు చేయడం వలన బీసీల నోటికాడి ముద్దను ఎత్తుకుపోయే ప్రమాదం ఏర్పడిందన్నారు, అటువంటి వ్యక్తుల వలన సమాజంలో కులాల మధ్య విద్వేషాలు ఏర్పడతాయన్నారు, అటువంటి వ్యక్తులను ఆ కుల సమాజం నియంత్రించాలి అని ప్రతినిధులు పిలుపునిచ్చారు, హైకోర్టు సుప్రీంకోర్టులో వేసిన కేసులను వెంటనే ఆ వ్యక్తులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు, రిజర్వేషన్లు సాధించుకునే వరకు జేఏసీగా ఏర్పడి పోరాటం చేయాలని ఉద్యమ బాట పట్టాలని ఈ సమావేశంలో తీర్మానించారు, ఈ సమావేశంలో జేఏసీ ప్రతినిధులు కత్తెర దేవదాస్ బొజ్జ కనకయ్య, బొప్ప దేవయ్య, చొక్కాల రామ్, బిక్షపతి, మల్లేశం, అంజయ్య లతో పాటు నాయకులు తడుక కమలాకర్, కందుకూరి రామాగౌడ్ ,బందారి బాల్ రెడ్డి ,బోయిన శ్రీనివాస్, తొట్ల మల్లేశం యాదవ్ ,కంచర్ల రాజు, చొక్కి కైలాసం, ఇల్లంతకుంట తిరుపతి, కుసుమ ప్రభాకర్ ,బూర ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్‌కు డీబీఎఫ్ పూర్తి మద్దతు

**చుంచు రాజేందర్ - డీబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు**



**హసన్‌పర్తి, అక్టోబర్-16 (ప్రజాజ్యోతి):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంలో ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్య ధోరణిని నిరసిస్తూ అక్టోబర్ 18న బీసీ సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా ప్రకటించిన బంద్‌కు దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్లను తగ్గించే కుట్రలకు అడ్డుకట్ట వేయడానికి, బీసీల ఐక్యతను ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఈ బంద్ కీలకమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని విద్యార్థులు, వ్యాపారవేత్తలు, అన్ని వర్గాల ప్రజలు ఈ బంద్‌కు సహకరించాలని పిలుపునిచ్చారు. బీసీలకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని రాజేందర్ స్పష్టం చేశారు. కోర్టుల వేదికలను అగ్రకులాలు వినియోగించి బీసీల హక్కులను అడ్డుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ ఉద్యమం ఎవరైనా వ్యక్తుల కోసం కాదని, బీసీ వ్యవస్థకు మేలు జరుగే ప్రజా ఉద్యమమని పేర్కొన్నారు. ఈ బంద్‌ను చారిత్రాత్మకంగా విజయవంతం చేయడానికి అన్ని రాజకీయ పార్టీలలోని బీసీ నాయకులు, ప్రజా సంఘాలు, వామపక్షాలు, అఖిలపక్షాలు కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బీసీల ఆత్మాభిమానాన్ని దెబ్బతీస్తూ రిజర్వేషన్లను తగ్గించాలనుకునే శక్తులకు తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని ఆయన వ్యాఖ్యానించారు. గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు జేఏసీల రూపంలో బీసీలు ఐక్యంగా కదలాలని ఆయన కోరారు.

# పెద్దయ్య దేవునికి మొక్కులు చెల్లింపులు

**మాజీ సర్పంచ్ రెడపాక ప్రమీల - శ్రీనివాస్**

**ధర్మారం,అక్టోబర్16(ప్రజా జ్యోతి):** దండేపల్లి మండలంలోని పెద్దయ్య దేవునికి బొట్లవనపర్తి గ్రామ మాజీ సర్పంచ్ తోపాటు నాయకులు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొట్లవనపర్తి గ్రామం నుండి ప్రతి సంవత్సరం పెద్దయ్య దేవుని దగ్గరికి వచ్చి మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. పెద్దయ్య దేవునికి కొబ్బరికాయలు కొట్టి, తీర్థ ప్రసాదాలు ఆరగించి మొక్కులు చెల్లించుకున్నామన్నారు. మా గ్రామ ప్రజలందరికీ దేవుని యొక్క ఆశీస్సులు ఉండాలని, రైతులకు పాడిపంటలు బాగా పండాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆ దేవుని కోరుకున్నట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్ రెడపాక ప్రమీల శ్రీనివాస్,కో ఆప్షన్ సభ్యులు బోట్ల శేఖర్,నీటి సంఘం మాజీ చైర్మన్ నేరెళ్ళ అంజయ్య గౌడ్, మాజీ వార్డు సభ్యుడు రెడపాక పోచయ్య, కొండ్ర బాబు, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కొండ్ర రాజేందర్, నాయకులు రెడపాక నర్సయ్య, కొమ్ము మల్లేశం,ఆవుల రాజయ్య,బిరుదుల మల్లేశం పాల్గొన్నారు.

# గూడూరు గ్రామంలో కాంగ్రెస్ బాకీ కార్డులు ఇంటింటికి పంపిణీ..

**బి గ్రామ శాఖ అధ్యక్షులు తాటాకర్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో**

**ముస్తాబాద్: అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి )**



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తాటాకర్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో గురువారం రోజునకాంగ్రెస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఎన్నికల్లో ప్రజలు మభ్యే పెట్టి ఎన్నికల్లో గెలిచి ప్రజలకు బాకీగా మిగిలిపోయారని అన్నారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ బాకీ కార్డులు ఇంటి ఇంటికి పంపిణీ చేయడం జరిగింది అని అన్నారు,ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎదునూరి శ్రీనివాస్. కేటీఆర్ సేన ముస్తాబాద్ మండల అధ్యక్షులు వంగూరి దిలీప్. పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు పుల్లూరి సంతోష్. కేటీఆర్ సేన గ్రామ అధ్యక్షులు చెక్కపెల్లి వెంకటేష్.యూత్ ప్రధాన కార్యదర్శి కోడూరి మనీష్ మెరుగు వెంకటేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు..